MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 03 -9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# నామినేటెడ్‌పై ఆశలు

### పదవుల పందేరం అనంతరం స్థానిక ఎన్నికలకు

### నెలా ఖరులోగా కొలిక్కితెచ్చే యోచన

### కాంగ్రెస్ కోర్‌కమిటీలో కీలక నిర్ణయం

### ప్రయత్నాలు ముమ్మరం చేసిన ఆశావహులు

స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పదవుల నియామకాలపై కాంగ్రెస్ కీలక నిర్ణ యం తీసుకుంది. గణేశ్ నిమజ్జనంలోపే నామినేటెడ్ పదవులను భర్తీచేయాలని శనివారం జరిగిన పార్టీ కోర్‌కమిటీ, పీఏసీ సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ల నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాజ్యాంగ, న్యాయనిపుణులతో చర్చించేందుకు ఓ కమిటీని ఏర్పాటుచేశారు.

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందకపోవడంతో ఎలా ముందుకెళ్లాలనే అంశంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర మంత్రులతో కూడిన కమిటీని కాంగ్రెస్ నియమించింది. వీరు రాజ్యాంగ, న్యాయనిపుణులతో సంప్రదించాలని నిర్ణయించింది. ఈనెల 29న జరిగే క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై తుది నిర్ణయం తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో వీలైనంతమేరకు అధికారికంగా 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే వెళ్లాలని,లేని పక్షం లో పార్టీపరంగానైనా రిజర్వేషన్ కల్పించి స్థానిక ఎన్నికల ప్రక్రియను కోర్టు విధించిన సెప్టెంబరు నెలాఖరు గడువులోగా ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. ఈలోగా గణేశ్ చతుర్థి నుంచి నిమజ్జనం జరిగే లోపు నామినేటెడ్ పదవుల భర్తీ పూర్తిచేయాలని నిర్ణయించింది. రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల చైర్మన్లతో పాటు, వైస్‌చైర్మన్, డైరెక్టర్ పదవులనూ భర్తీ చేయాలని, ఇప్పటికే ఆశావహుల జాబితాలను పార్టీ జిల్లా పరిశీలకులు, ఇన్‌చార్జి మంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా అధిష్టానానికి, సీఎంకు చేరవేశారు. నామినేటెడ్ పదవుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్ రావడంతో జిల్లాలోనూ ఆశావహులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

## బాలాజీ నగర్ లో పీజీ హాస్టల్ లీజు గడువు తీరకముందే ఖాళీ చేయమని జులుం చూపిస్తున్న ఇంటి యజమాని

- హాస్టల్లో విద్యార్థులు, ఉద్యోగస్తులు ఉండగానే కరెంటు తీసేసి కరెంటు మీటర్లు తీసుకెళ్లిన బాలాజీ నగర్ ఏఈ
- కరెంటు లేక ఇబ్బందులు పాలైన పీజీ హాస్టల్ విద్యార్థులు, ఉద్యోగులు
- త్రాగు నీటిని సైతం రాకుండా అడ్డుకుంటున్న ఇంటి యజమాని
- హరి శ్రీ మెన్స్ హాస్టల్ ముందు ధర్నా నిర్వహించిన పీజీ ఉద్యోగులు

8లో



## తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించినదబిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు

**చిట్యాల క్రైమ్ మిర్రర్: :** సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు అన్నారు. చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో సెప్టెంబర్ రెండున తెలంగాణ విమోచన దినం సందర్భంగా శాసనమండలి సభ్యులు, తెలంగాణ విమోచన రాష్ట్ర కమిటీ చైర్మన్ చిన్నమిలే అంజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అమరుల సంస్మరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ భారతదేశానికి 1947 లో స్వాతంత్రం వస్తే తెలంగాణ కు మాత్రం రాలేదు తెలంగాణ

2లో



# తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించినబిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు

హైదరాబాద్ సంస్థానంలో నైజాం ప్రభువు లొంగుబాటుతో 1948 సెప్టెంబర్ 17న రావడం జరిగింది. కానీ ఇప్పటికీ పక్క రాష్ట్రాలలో కొన్ని జిల్లాలలో సెప్టెంబర్ 17న అధికారికంగా విమోచన దినోత్సవం జరుపుకుంటున్నారు కానీ తెలంగాణలో మాత్రం అది సాధ్యం కావడం లేదు. ఇప్పుడు తెలంగాణలో ప్రతి పాఠశాలలో సెప్టెంబర్ 17న జనగణమన గీతం ఆలాపన జరుగుతుంది అంటే అది కేవలం బిజెపి పార్టీ అలాగే విద్యాసాగర్ పోరాటం వల్లనే జరిగిందని అన్నారు. కెసిఆర్ అధికారంలోకి రాగానే తెలంగాణ విమోచన దినమును అధికారికంగా జరుపుతామని జరపలేదు అలాగే కాంగ్రెస్ కూడా అధికారంలోకి వచ్చాక విమోచన దినము అధికారికంగా జరపలేదు. బిజెపి అధికారంలోకి రాగానే కచ్చితంగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం ను అధికారికంగా జరుపుతామని అన్నారు. ఈనెల 17న తెలంగాణ బిజెపి ఆధ్వర్యంలో జరగబోయే తెలంగాణ విమోచన దినం వేడుకలకు రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరవుతున్నారు అని తెలిపారు. తెలంగాణలో రజాకారులపై తిరుగుబాటు చరిత్రను అంశమును పాఠ్యపుస్తకాలలో చేర్చాలని అన్నారు.ఎంఐఎం పార్టీకి బిఆర్ఎస్, కాంగ్రెస్ కవల పిల్లలు అని ఆ పార్టీ కోసమే తెలంగాణ విమోచన దినోత్సవంను ను అధికారికంగా నిర్వహించడం లేదని ఎద్దేవా చేశారు. కేవలం ఓట్ బ్యాంకు రాజకీయాలు మాత్రమే కాంగ్రెస్ బిఆర్ఎస్ చేస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది మేమే అని అంటున్నారు కానీ ఇచ్చే తెలంగాణ సరైన సమయంలో ఇచ్చి ఉంటే తెలంగాణలో ఇన్ని ఆత్మహత్యలు జరిగి ఉండేవి కావు విద్యార్థులు బలి అయ్యే వారు కారని అన్నారు. పార్లమెంటులో తెలంగాణ బిల్ ప్రవేశపెట్టినప్పుడు తెలంగాణ కోసం పోరాటం చేసిన అని చెప్పుకునే బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీలు ఆరోజు పార్లమెంటులో లేరు. కానీ బిజెపి పార్టీ పార్లమెంటులో పూర్తి మద్దతుతో తెలంగాణ బిల్ పాస్ అయిందని అన్నారు. రజాకార్ల చేతుల్లో ఎంతోమంది అమాయకులు బలయ్యారు ముఖ్యంగా గుండ్రంపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాటానికి కాసిం రాజ్వీ ఎదురు తిరిగిన సందర్భంలో ఎంతో మంది అమాయకులను ప్రాణాలతో బావిలో వేసి చంపారు. అలాంటి నిజాం పాలనను కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు మెచ్చుకోవడం హాస్యాస్పదం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42% రిజర్వేషన్లు అని ఎంఐఎం అసదుద్దీన్ కోసం 10 శాతం ముస్లింలను కలిపి బీసీల మీద ప్రేమ వలకబోస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక బి ఆర్ ఎస్ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలు అవినీతిలో కురుకపోయాయని అన్నారు.



## ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కేపీహెచ్బి ఐదవ ఫేజ్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనహృదయ నేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారా%శీ% రాజలింగం, తెలంగాణ రాష్ట్ర మహిళా చైర్పర్సన్ మండపాక కావ్య, జనసేన కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హాజరై కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ:"మన నాయకుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని తెలిపారు. ఈ వేడుకలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## సమాజంలోని నిరుపేదల ఆరోగ్యానికి దాతృత్వ సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి


**కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (క్రైమ్ మిర్రర్) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం గోపాల్ నగర్ లో వారి అభిమానులు ఏర్పాటు చేసిన వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదానం, మెడికల్ క్యాంపు, అన్నదాన కార్యక్రమాల్లో అభిమానుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ చౌదరి పాల్గొని రక్తదాతలకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ సంపాదనలో సగ భాగం సమాజాభివృద్ధి సంక్షేమం, దాతృత్వ సేవా కార్యక్రమాలకు ఖర్చు చేసి సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు అనారోగ్యానికి గురైన అనేక మంది నిరుపేదలు రక్తదాతల ద్వారా తిరిగి మెరుగైన వైద్యం చేయించుకుని ఆరోగ్యవంతులుగా కుటుంబ సభ్యులతో కలిసిపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, అజయ్, అనిల్, యువ నాయకులు రమణ, వరుణ్, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.



## గణాధ్యక్షునికి ఘనంగా పూజలు నిర్వహించిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకునికి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సోమవారం రాత్రి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి గొట్టుముక్కల పెద్ద భాస్కర రావు ముఖ్యఅతిథిగా హాజరై వినాయక మహారాజుకు పూలమాలవేసి స్వామివారిని సేవించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, జి ప్రసాద్, సుధాకర్, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, గణేష్, యూత్ కమిటీ సభ్యులు అశ్విత్, నందు, రిత్విక్, అనిల్, భార్గవ్ సాయి తదితరులు పాల్గొన్నారు.





## అన్నదాతలకు సాగు కోసం నీరందించిన అపరాభగీరథుడు వైయస్ఆర్

**సంక్షేమం, అభివృద్ధి పనులతో ప్రజా రంజక పాలనా అందించిన గొప్పపరిపాలనాదక్షుడు వైయస్ఆర్**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (క్రైమ్ మిర్రర్) :** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కెపిహెచ్బి టెంపుల్ బస్టాప్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, వైయస్ఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ వర్ధంతి వేడుకలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడు వైయస్సార్ అని అన్నారు. 108,104 అంబులెన్స్, ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు వైద్యాన్ని చేరువ చేశారని కొనియాడారు. రైతులు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ, ఉచిత కరెంట్ అందించి రైతు బాంధవుడు ఆయారని, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి బడుగు, బలహీన వర్గాల కుటుంబాల్లో విద్య కుసుమాలు విరబూసేలా చేశారని అన్నారు. వైయస్సార్ చూపిన స్ఫూర్తిదాయక మార్గాల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వపాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల జస్వంత్ రావు, మేకల మైకేల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మా, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ ఫణీంద్ర, అప్పారావు, రంగస్వామి, వనజ, యమున, వాణి, ప్రణతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైయస్ఆర్ అభిమానులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (క్రైమ్ మిర్రర్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని బాలానగర్, కూకట్ పల్లి మండలాల్లో సుమారు 163 మంది కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. కోటి 63 లక్షల 18 వేల 908లు విలువగల చెక్కులను ఆయన మంగళవారం రోజున ఆయా మండల కార్యాలయాల్లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం :ఇందిరా చంద్రశేఖర్

**నేరేడ్మెట్ చౌరస్తాలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు**



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** ముఖ్య మంత్రిగా గెలిచిన తర్వాత రైతులు, వ్యవసాయం గురించి ఆలోచించి మొదటగా ఉచిత విద్యుత్ ఫైల్ పై సంతకం పెట్టిన ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి దే అని మల్కాజిగిరి సర్కిల్ కి చెందిన మాజీ కౌన్సిలర్లు ఎస్సార్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్ పేర్కొన్నారు. వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మల్కాజ్గిరి పరిధిలోని నేరెడ్మెట్ చౌరస్తా లో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.రైతుల కోసం ఉచిత విద్యుత్, పేదల కోసం 108 అంబులెన్స్ పథకం ద్వారా ఎంతోమంది నిరుపేదలను ఆదుకున్నారని గుర్తు చేశారు. రాజశేఖర్ రెడ్డి మరణం అప్పట్లో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పి. చంద్రశేఖర్, పీసీసీ డెలిగేట్ ఆర్. చంద్రశేఖర్, కుట్టి శ్రీను,జీవనరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ప్రభ, సంతోష్, నర్సింగరావు చెన్నారెడ్డి,అధ్యక్షులు,రాజలింగం వర్కింగ్ ప్రసిడెంట్ యాది, వైస్ ప్రసిడెంట్ స్ ప్రేంకుమార్, మోహన్, మహేష్, జెనరల్ సెక్రటరీ ప్రవీణ్ జాన్సన్, రాజు, పాషా, శంకర్ రాజేష్, దేవేందర్, రాజేష్, అజయ్, కృష్ణ, డానీయల్,చార్లీ, సప్తగిరి కాలనీ కృష్ణ,మనోజ్, మహిళా నాయకురాలు సుధానాయుడు, సుధా, కోటేశ్వరి, విజయలక్ష్మి, విజయలక్ష్మి, శ్రీలత, కవిత, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు ప్రయోజనం లేని భూ భారతి



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ధరణిని బంగాళాఖాతంలో వేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఉన్న భూ భారతితో రైతులకు ఏమి ప్రయోజనం చేకురుతుందో చెప్పాలని బీఆర్ఎస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మంగళవారం మండలంలోని రాజుపేటలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు యడ్లపల్లి నరసింహరావు అధ్యక్షతన పార్టీ నాయకుల సమావేశం నిర్వహించగా నాగ రమేష్ హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ తో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరిందని అది ఓర్చుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో వెయ్యాలని ప్రగల్బాలు పలికి ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతితో రైతులకు ఒరిగింది ఏమీ లేదని,ధరణిలోనే ఎన్నో భూ సమస్యలకు పరిష్కారం లభించిందని భూ భారతితో కొత్త సమస్యలతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.రాష్ట్రంలో యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా చోద్యం చూస్తూ అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలు అన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, జిల్లా జీవ వైవిద్య డైరెక్టర్ కర్రీ శ్యాంబాబు,మండల ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్,తెలంగాణ ఉద్యమ కారుడు మల్లికంటి శంకర్,ఎస్డి హుస్సేన్, గ్రామ అధ్యక్షుడు చదల వాడ సాంబశివ రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితకుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను మంగళవారం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ముందుగా మండలంలోని కొండ్రిగాని బోర్డ్ తండాలో ఇటీవల మృతి చెందిన సభావత్ భీమ్లి కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం అందించగా మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్ రూ.10,500 లు అందించారు. అనంతరం సలార్పూర్ గ్రామంలో సోమవారం మృతి చెందిన జంగయ్య కుటుంబాన్ని పరమర్శించి అనంతరం జంగయ్య భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జంగయ్య కుటుంబానికి ట్రస్టు ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన నెనావత్ లక్కీ కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు, మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు, మాజీ వార్డు సభ్యులు బాబా, శ్రీను, నాయకులు హరిచంద్, శ్రీను, మున్యా, బాలు, పాండు, తావు, వెంకటయ్య, చంద్రు, బావోజి, సేవ్య, వెంకటేష్, శరత్, వినోద్, గణేష్, నరేష్, నాజం, లక్య, రమేష్, సిలారి, శ్రీధర్, గోబ్రు, మున్యా, చందు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 10 కేజీల గంజాయి పట్టివేత

**బొంగులురు రింగ్ సమీపంలో విద్యార్థులకు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు**

**అరెస్ట్ చేసి రిమండ్ కు తరలించిన ఆదిభట్ల సిఐ రవికుమార్**





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):**అధిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నారన్న విశ్వాసనీయ సమాచారంతో ఆదిభట్ల పోలీసులు అక్కడికి చేరుకొని ఇద్దరిని అదుపులో తీసుకొని వారిని తనికి చేయగా వారివద్ద 10 కేజీల గంజాయిని గుర్తించారు. సుమారు 2లక్షల 50 వేల విలువ కలిగిన గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని విచారించగా ఒడిష రాష్ట్రనికి చెందిన మహిళా దేబా కబాసి,జోగి మడకమి అనే ఇద్దరు వ్యక్తులు హైదరాబాద్, మల్కాజిగిరి లో ఉన్న పలాసి నూకరాజు అనే వ్యక్తి దగ్గరనుండి తక్కువ ధరకు గంజాయిని తీసుకువచ్చి అధిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వివిధ కంపెనీలకు,కాలేజీ విద్యార్థులకు విక్రయించడానికి తీసుకొచ్చామని తెలిపారన్నారు.వెంటనే వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన ఆదిభట్ల సిఐ రవికుమార్.

# తెలంగాణ బిజెపి పార్టీ అధికార ప్రతినిధిని ఘనంగా సత్కరించిన మున్సిపాలిటీ బీజేపీ పార్టీ నాయకులు.

**అమనగల్లు క్రైమ్ మిర్రర్:**ఆమనగల్ మున్సిపాలిటీ బిజెపిపార్టీకార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి కి ఘనస్వాగతం పలికిన బిజెపిపార్టీ నాయకులు ఘనంగా సత్కరించడం జరిగింది వారితోపాటు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మరియు బిజెపి పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్న ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటివిక్రమ్ శ్రీకాంత్ సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటినరసింహ జిల్లాకౌన్సిల్ నంబర్ చెక్కలలక్ష్మణ్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్ ఎర్రవోలు మహేష్ మల్లయ్య యాదవ్ శంకర్రావులక్ష్మణ్,కార్యకర్తలు తథిరులుపాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అధ్యుడు వై యస్ ఆర్

### మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి యాదవ్..

**కేశం పేట, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పలు సంక్షేమ పథకాల ప్రవేశపెట్టిన ఆద్యుడు వై యస్ ఆర్ అని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లనమోని గిరి యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన 108, ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ ,పథకాలు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయావన్నారు. వైయస్సార్ లాంటి మహోన్నతమైన వ్యక్తి మరొకరు పుట్టరని ఆయన అడుగుజాడల్లో మనందరం నడవాలన్నారు.

**తొమ్మిది రేకుల గ్రామంలో**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీసా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాలలో సీనియర్ నాయకులు బీస



కరుణాకర్ రెడ్డి, ఎన్నం శ్రీకాంత్ రెడ్డి, ఎడమ విజయ్ రెడ్డి, ఎదిరె నాగేష్ ,మంచె వెంకటయ్య ,కోడిపర్తి శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఐలాపురం హరీశ్వర్ రెడ్డి, రాఘవేందర్, నిరంజన్, యాదగిరి,మల్లేష్,పోగుల భీమయ్య,నరసింహారెడ్డి, చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి,లాలమోని చంద్రయ్య,గుత్తి శేఖర్,బండల రాజేందర్ రెడ్డి,నిరంజన్,శ్రీనివాస్ రెడ్డి ,పోగుల నర్సింలు,మహాలింగం, సుదర్శనా చారి, పబ్బతి మల్లయ్య నర్సింలు,బ్యాగరి మల్లయ్య,తిరుపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఖాజ హలి, అంతారం రాములు,కందన శివయ్య, యాదయ్య, టాగుర్ నాయక్,రమేష్ నాయక్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి సంక్షేమానికి చిరునామా వైఎస్

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** తెలుగు రాష్ట్ర ప్రజలకు భరోసాగా అన్నదాతలకు అండగా సంక్షేమానికి,అభివృద్ధికి చిరునామాగా వెలుగొందిన దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జయరాం రెడ్డి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన మహనీయుడని ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పేద విద్యార్థులను ఆదుకున్న విద్యా దాత అని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకంతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణ దాతగా నిలిచాడని పంట ఎండినా నష్టపోమనే ధీమా రైతులకు కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని పండగలా మార్చిన రైతు బాంధవుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు భరోసాగా ఉన్న ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్సార్


**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు భరోసాగా పేదల కండగా ఉన్న ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మల్కాజ్గిరి మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మల్కాజ్గిరి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జీడి శ్రీనివాస్ గౌడ్, వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఆనంద్ బాగ్ చౌరస్తాలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్,వినోద్ యాదవ్,యూసఫ్,సీనియర్ నాయకులు చంద్రశేఖర్,గౌసుదిన్,కొండ గౌడ్, మహిళా నాయకులు ఆశ,రోజారమణి,మజియా,లక్ష్మీయూత్ కాంగ్రెస్ నాయకులు మరియు డివిజన్ నాయకులు జీడి చరణ్జీత్ గౌడ్,అజయ్,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అడ్డుగా ఉన్న మట్టిని తొలగించండి..

### అధికారులకు గ్రామస్తుల వినతిపత్రం..

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** వైకుంఠధామానికి వర్షం నీరు పోకుండా అడ్డుగా ఉన్న మట్టిని తొలగించాలని అధికారులకు వేములనర్వ గ్రామస్తులు మంగళవారం వినతిపత్రాన్ని అందించారు. మండల పరిధిలోని వేములనర్వ గ్రామ వైకుంఠధామానికి అనుసరించి ఉన్న ప్రభుత్వ భూమిలో కొంతమంది రియల్టర్లు అడ్డుగా మట్టిని పోసారని, వర్షాల కారణంగా వైకుంఠధామంలో వర్షం నీరు నిలుస్తుందని ఆ నీరు పోవాలంటే అడ్డుగా ఉన్న మట్టిని తొలగించాలని లేకపోతే ఎవరైనా చనిపోయిన ఎడల వైకుంఠధామంలో దహన సంస్కారాలు చేయాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. వెంటనే అధికారులు స్పందించి మట్టిని తొలగించి తగు చర్యలు తీసుకోవాలని మండల తహసిల్దార్ ఆజం అలీ, ఇన్చార్జ్ ఎంపీడీవో రవిచంద్ర కుమార్



రెడ్డికి గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు మల్లేష్,చిర్ర శ్రీను, దాసు నాయక్,రాఘవేందర్, శ్రీకాంత్, శ్రీశైలం, చిర్ర ఎల్లయ్య, కుమార్, ఉప్పరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ


**క్రైమ్ మిర్రర్,కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులైన వారందరికీ నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 6, 7, 18 వార్డులకు సంబంధించిన 60 మంది లబ్ది దారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను మంగళవారం కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజల సంక్షేమ అభివృద్ధిని



మరిచిందని అన్నారు. నేడు అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం రేవంత్ సర్కార్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, లక్ష్మి చిన్న రాంరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పార్శపాకుల శేఖర్, నాయకులు సైదులు, దున్న సురేష్, శీను, శేఖర్, రాము, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటర్ల జాబితా ప్రచురణ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి తుది ఓటర్ల జాబితా ,పోలింగ్ స్టేషన్ల వివరాలను కార్యదర్శులతో కలిసి ప్రచురించారు..మండలములోని అన్ని గ్రామ పంచాయతీలలో ఓటర్ల జాబితా వివరాలు ఉంచడం జరిగిందని పేర్కొన్నారు.





## వైఎస్ఆర్ కు ఘన నివాళులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్, అల్మాస్ గూడ వైఎస్ఆర్ పార్క్ లో కాంగ్రెస్ పార్టీ నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డా. వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. వైయస్ రాజశేఖరరెడ్డి ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్మరణీయులుగా నిలిచిపోయారన్నారు. ఆయన చేపట్టిన ప్రజాకర్షక పథకాలు రైతు పేదల సంక్షేమం పట్ల అందించిన ప్రోత్సాహం, ఆరోగ్య శ్రీ,108 లాంటి పథకాలు ఆయనను శాశ్వతంగా ప్రజల హృదయాలలో నిలిచిపోయేలా చేశాయన్నారు. మనమంతా ఆయన ఆలోచనలను సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం కర్తవ్యంగా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, విచార్ విభాగ్ ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు బలింగని జంగయ్య, బోయపల్లి వెంకటరెడ్డి, నవారు మల్లారెడ్డి, మల్గరి శ్రీధర్ రెడ్డి, వినోద్ నాయక్ , గట్టు బాలకృష్ణ, రామిడి రామకృష్ణారెడ్డి, బొల్లపల్లి కుమార్, వెంకటేష్ గౌడ్, రమేష్ గౌడ్, నీరుడు శ్రీరాములు, ఉమేష్, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్, వంగేటి కొండల్ రెడ్డి, సంరెడ్డి గోవింద్ రెడ్డి, యాదయ్య, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, వై.ఎస్.ఆర్ అభిమానులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళా సంఘాలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీలో కనకదుర్గ సెంటర్ వద్ద పవనిజం మండల ఆర్గనైజర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అర్చన చేయడం జరిగింది తదుపరి కేక్ కటింగ్ వేడుకలు నిర్వహించడం జరిగింది అలాగే ఆదరణ వృద్ధ ఆశ్రమంలో పండ్లు కూరగాయలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో నగరికల్ ఇంచార్జ్ రామలింగం పవనిజం మండల్ ఆర్గనైజర్ జిట్ట రమేష్, కృష్ణ,జిట్ట శేఖర్, లవ కుమార్, రవి, ఉషి, వాసు తదితరులు పాల్గొన్నారు.




# శివ కేశవాలయంలో..'ఏకవిశంతి పత్ర పూజ'

- పత్రం మాత్రమే చోటు చేసుకున్న ఏకైక పూజ
- ఆయుర్వేద పరంగా ఒక్కో పత్రానికి ఒక్కో విశిష్టత

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని శివకేశవ ఆలయంలో ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ చారి ఏకవిశంతి పత్ర పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం పొందారు. ఏకవింశతి పత్రపూజ అనేది 21 విధముల పత్రములతో చేయు పూజ. వినాయక వ్రతకల్పములో ఈ పూజ ప్రధానమైనది. ఈ పత్రాలన్నింటిలో అనేక ఔషధగుణాలు కలిగివుంటాయి. ఆయా కాలాలలో వచ్చే రోగాలను కాలానుగుణంగా నయం చేయడం ఈ పత్రాల ప్రత్యేకత. ఆ పత్రాలలో ఒక్కో ఆకు ఒక్కో విశిష్టత ఉంది. ఏకవదంతి పత్రాలు ఆయుర్వేద పరంగా మనిషి ఇంత ఉపయోగారంగా ఉపయోగపడుతున్నాయో క్రైమ్ మిర్రర్ పాఠకుల కోసం ప్రత్యేకం..

**ఏకవింశతిపత్రాలు వాటి విశిష్టత...**

- **మాచీపత్రం** : దీన్ని దవనం అని కూడా అంటారు. ఇది కుష్ఠు సంబంధ వ్యాధులను, బొల్లివంటి చర్మవ్యాధులను, నరాల సంబంధవ్యాధులను తగ్గిస్తుంది. ఊబకాయాన్ని తగ్గిస్తుంది. ఈ పత్రాలున్న పరిసరాల్లో ఎటువంటి సూక్ష్మక్రిములు దరిచేరవు.
- **బృహతీపత్రం** : దీని వాకుడాకు అంటారు. ఇది ఆయాసాన్ని, దగ్గును, మలబద్ధకము, అతివిరేచనాలను తగ్గిస్తుంది. బాలింతలకు ఈచెట్టు ఒక వరం. ఇది అనేక దివ్యౌషధాల తయారీకి ఉపయోగపడుతుంది.
- **బిల్వపత్రం** : దీన్ని మారేడు అంటారు. ఇది నీటిని శుద్ధి చేస్తుంది. కీళ్ల సంబంధవ్యాధులను, విరేచనాలను తగ్గిస్తుంది. రోగనిరోధకశక్తిని పెంచుతుంది. జీర్ణక్రియను వృద్ధిచేస్తుంది. శరీర దుర్వాసనను తగ్గిస్తుంది. అనేక ఔషధాల తయారీలో ఉపయోగపడుతుంది. సూక్ష్మక్రిమి సంహారిణిగా బాగా ఉపయోగపడుతుంది.
- **దూర్వారయుగ్మం** : దీన్ని గరిక అంటారు. ఇది దేహంలో రక్తాన్ని శుద్ధిచేస్తుంది. అధికరక్తస్రావాన్ని, రక్తహీనతను తగ్గిస్తుంది. శరీరంలోని హానికర సూక్ష్మక్రిములను నశింపజేస్తుంది. అజీర్ణవ్యాధిని, అధిక ఆమ్లస్రావాన్ని తగ్గిస్తుంది. సకలచర్మరోగాలను, సోరియాసిస్ లాంటి వ్యాధులను తగ్గిస్తుంది. దుస్స్వప్నాలను నివారిస్తుంది.
- **దత్తుర పత్రం (ఉమ్మెత్త)** :- ఊపిరితిత్తులను వ్యాకోచింప చేసి ఉబ్బసం తగ్గేలా చేస్తుంది.
- **బదరి పత్రం (రేగు ఆకు)** :- చర్మ వ్యాధులకు మంచి విరుగుడు.
- **అపామార్గ పత్రం (ఉత్తరేణి)** : -దగ్గు, ఉబ్బసంకి బాగా పనిచేస్తుంది.
- **తుర్యా పత్రం (తులసి)** :-శరీరంలో ఉష్ణాన్ని నియంత్రిస్తుంది. అందుకే ప్రతి ఇంట్లో తులసి చెట్టు ఉండాలి. ఆ గాలికి జలుబు, దగ్గు వంటివి దరి చేరవు.





- **చూత పత్రం (మామిడి ఆకు)** :-నోటి దుర్వాసన, చిగుళ్ళ వాపు వంటి సమస్యల నుంచి ఉపసమనం ఇస్తుంది.
- **కరవీర పత్రం (గన్నేరు ఆకు)** :-గడ్డలు, పుండ్లు తగ్గటానికి దీని వేరు, బెరడు వాడతారు
- **విష్ణు క్రాంతం (పొద్దు తిరుగుడు ఆకు)** :-దీనిపై జరిగిన ఎన్నో పరిశోధనలు చెబుతున్న దేమిటంటే ఇది మంచి స్కిన్ కేర్ మందుగా పనిచేస్తుంది.
- **దాడిమ పత్రం (దానిమ్మ ఆకు)** :- వాంతులు, విరేచనాలు, అరికడుతుంది.శరీరంలో ఉన్నా హానికారక క్రిములను నాశనం చేస్తుంది.
- **దేవదారు (దేవదారు ఆకు)** :-శరీర వేడిని తగ్గిస్తుంది.
- **మరువాకం (మరువం ఆకు)** :-మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.
- **సింధువార పత్రం (వావిలాకు)** :-కీళ్లనొప్పులకు మంచి మందు.
- **జాజి పత్రం (జాజి ఆకు)** :- చర్మ రోగాలు, స్త్రీ సంభంద వ్యాధులకు మంచిది.
- **గండకి పత్రం (అడవి మొల్ల యుధిక)** :- అతిమూత్ర సమస్యనుంచి ఉపసమనం ఇస్తుంది.
- **శమీ పత్రం (జమ్మి చెట్టు)** :-నోటి వ్యాధులను తగ్గిస్తుంది.
- **అశ్వత పత్రం (రావి ఆకు)** :-చాల ఓషధగుణాలు ఉన్నాయి.
- **అర్జున పత్రం (మద్ది ఆకు)** :-రక్త స్తంభనం, గుండె ఆరోగ్యానికి ఇది చాల సహాయకారి.
- **అర్క పత్రం (జిల్లేడు ఆకు)** :-నరాల బలహీనత ఉన్నవరికిది దివ్య ఒషధం. చర్మ వ్యాధులను నివారిస్తుంది.

## గణపతి పూజ కార్యక్రమాలలో పాల్గొన్న యేలిమేటి అమరేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్ - బాలాపూర్ గ్రామంలో మల్లాపూర్ గణేశ్ ఉత్సవ సమితి సహా వివిధ సంఘాల ఆధ్వర్యంలో గణేశ్ పూజ కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేంద్ర రెడ్డి హాజరయ్యారు. మల్లాపూర్ గణేశ్ ఉత్సవ సమితి,



బీసీ యువజన సంఘం, బాల గణేశ్ యువత సంఘం, ఆల్ ఫ్రెండ్స్ యువజన సంఘం, అథాపురం చెన్నరెడ్డి అసోసియేషన్ తరఫున టిల్లు, అఖిల్, రంగయ్య, వెంకటేష్, నరేందర్ అరేకర్, అరవింద్ గౌడ్, సురేశ్ గౌడ్, అంజా అషిక్, విజయ్, రఘువేందర్, ఆనంద్, ప్రశాంత్, అరవింద్, శ్రీనివాస్, శివ, సురేశ్, శ్రీనివాస్ రెడ్డి, సీతారాం రెడ్డి, శివరెడ్డి, ఉమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వంగేటి మధుసూదన్ రెడ్డి, ఆచన్ శ్రీనివాస్, రాజేష్ ఠాకూర్, హాజరై సేవలందించారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : డీఈఓ బిక్షపతి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు.మండలములో కిష్టాపురం ,పలివేల జిల్లా పరిషత్ పాఠశాలలు,రావిగూడెం ప్రాథమిక పాఠశాల,కస్తూర్బా గాంధీ,మునుగోడు పాఠశాలను డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.విద్యార్థులను ప్రశ్నలు అడిగి శక్తి సామర్థ్యాలను పరీక్షించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి,నాణ్యమైన భోజనం అందించాలి అన్నారు. వర్షాకాలం తగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు...వివిధ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కుర్మగూడలో గణనాథుడికి విశేష పూజలు



**తుర్కయంజాల్, సెప్టెంబర్ 2:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కుర్మగూడలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుడు విశేష పూజలందుకుంటున్నాడు. సోమవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఊరి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకదంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జొన్నాడ జయేందర్‌రెడ్డి, జోర్ల గణేష్, బొడ్డు కుమార్, కలకొండ రవీందర్, వస్పరి రమేష్, వస్పరి జంగయ్య, కె.కుమార్, సాయిరెడ్డి, బాలరాజు, జొన్నాడ సురేందర్, జొన్నాడ చిన్నారెడ్డి, దిలీప్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బొడ్డు శ్రీనివాస్, జొన్నాడ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ద

## చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని దండుగుల రాములమ్మ గాలయ్య జ్ఞాపకార్థంగా కుమారులు దండుగుల నగేష్ అన్నప్రసాద దాతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో దోనూరు వీరారెడ్డి, ఉప్పల లింగస్వామి, దిండిగుల ప్రభాకర్, సుర్వి దయాకర్, ఉప్పల రమేష్,గడ్డం స్వామి, చత్రపతి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పీసీ ఘోష్ కమిషన్ కాదది పీసీసీ కమిషన్

- కాళేశ్వరం తెలంగాణకు జీవనధార
- కెసిఆర్ ని బద్నామ్ చేసేందుకే కుట్రలు : సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గము పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా కక్ష సాధింపు రాజకీయాలని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రాజెక్టులు నిర్మించిన కెసిఆర్ పై కేసులు సిగ్గు సిగ్గంటూ టిఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును బీడు భూమిలో నీళ్లు పారేలా చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తోందని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని కథలు సృష్టించి, కమిషన్ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించిన ఘనత కేసీఆర్ దని, కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది పీసీ ఘోష్ కమిషన్ కాదది పీసీసీ కమిషన్ అని ఎద్దేవా చేశారు. జూదములో కౌరవులు గెలిచారు కానీ యుద్ధంలో పాండవులు గెలిచారని కేసీఆర్ మీద ఎన్ని ఎంక్వైరీలు పెట్టినా చివరికి న్యాయమే గెలుస్తుందిని, కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే అన్నట్లు కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు వారి తెలివి లేని తనానికి నిదర్శనమని, కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు,15 రిజర్వాయర్లు,19 సబ్ స్టేషన్ లు, 21 పంప్ హౌజులు, 203 కిలోమీటర్ల సొరంగాలు,1,531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టిఎంసీల ఉపయోగమని, వీటన్నింటి సమాహారం కాళేశ్వరమని తెలుసుకోవాలని, కాళేశ్వరంపై కాంగ్రెస్, బిజెపిల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని ప్రజలే సరైన బుద్ధి చెబుతారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి, దండగా అనుకున్న వ్యవసాయాన్ని పండుగగా మార్చిన అపర భగీరథుడు, తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్ అని, పూర్తికాని ప్రాజెక్టులతో తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలోనే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించిన కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు, తెలంగాణకు శ్రీరామరక్షగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేందుకే ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్, అటు కేంద్రంలోని బిజెపి పార్టీలు దొంగ నాటకాలాడుతున్నాయని, పిసి గోష్ కమిషన్ నివేదికలో కేవలం కాంగ్రెస్ బీజేపీ పార్టీలకు చెందిన మంత్రులు, నాయకులు మాట్లాడిన మాటలే ఉంటాయని, ఇదంతా ఒక బోగస్ కమిషన్ మాత్రమేనని, కాంగ్రెస్ బీజేపీలకు సమాధి కట్టే మరో తెలంగాణ ఉద్యమం మొదలు కాబోతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీధర్, చిలకమర్రి నరసింహ, మురుకుంట్ల అరవింద్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా..

- పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్స్ విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్




**పరిగి (క్రైమ్ మిర్రర్):** పెండింగ్ స్కాలర్షిప్ ఫీజురియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి నీ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ తో సంబంధం లేకుండా విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మిస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం అవుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి ఒక విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.తక్షణమే విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలని అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాలకు భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కి సొంత భవనాన్ని నిర్మించాలి. సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు కట్టించాలని ప్రభుత్వ పాఠశాలలో అక్షయపాత్ర ఆహారం సరిగ్గా ఉండడం లేదని దాని తొలగించి పాఠశాల వద్దనే వండి విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మృతుడి కుటుంబానికి ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద తాండకు చెందిన మూడవత్ డిప్లా నాయక్ అనారోగ్యంతో బాధపడుతు మరణించాడు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మంగళవారం మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం తన వ్యక్తిగతంగా మృతుడు కుటుంబసభ్యులకు బిఆర్ఎస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతునాయక్, భీమ్లా నాయక్, వెంకటయ్య, సేవ్యనాయక్, గసియా, రవినాయక్, చింటూ, యాదమ్మ, తారమ్మ, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ సుధీర్,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి..
- ఆర్కతలలో ఎస్బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరస్యత పై గ్రామస్తులకు అవగాహన..



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఖాతాదారుల సౌకర్యార్థం బ్యాంకులో ఎన్నో రకాలుగా ఆర్థిక సేవలు అందిస్తున్నాయని,ప్రజలు బ్యాంకులు కేవలం రుణాలు ఇవ్వడానికి,వడ్డీలు వసూలు చేయడానికి ఉన్నాయని అపోహాలు వీడి బ్యాంకు సేవలో సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సుధీర్,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి అన్నారు.మంగళవారం నవాబ్ పేట్ మండలం అర్కతల గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరిలు హాజరై మాట్లాడారు మారుమూల గ్రామాల ప్రజలు సైతం ఆర్థిక అక్షరాస్యత వైపు అడుగులు వేసేలా వారికి విస్తృత అవగాహన కల్పించాలని బ్యాంక్ వారికీ సూచించారు.ప్రజలందరికీ రోజు వారి జీవితంలో అవసరమయ్యే ఆర్థిక అంశాల అన్నింటి పై అవగాహనను పెంపొందించేలా కృషి చేయాలన్నారు.సైబర్ నేరాలపై బ్యాంకు అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు,రుణాలు,బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రభుత్వాలు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తాయని,రైతులు,మహిళలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారికి వివరించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జన సురక్ష, పీఎం విశ్వకర్మ,ముద్ర,పీఎంఈజీపీ,పీఎం జీవన్ జ్యోతి,అటల్ పెన్షన్ యోజన,పీఎం ఎఫ్ఎంఈ,ఇతర వ్యవసాయ రుణాలపై రైతులకు,ప్రజలకు అవగాహన కల్పించారు.రుణాలు పొందిన వారు వాటిని సక్రమంగా వినియోగించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.అర్హులైన వారు రుణాలు పొంది వ్యవసాయం,వాటి అనుబంధ రంగాలైన డెయిరీ,కోళ్ల పెంపకం వంటి మొదలైన రంగాలలో,కుటీర పరిశ్రమ,వ్యాపార,కుల వృత్తులలో అభివృద్ధిని సాధించవచ్చునని తెలిపారు.మహిళలకు పొదుపు ఆవశ్యకతను వివరించాలని సూచించారు.అనంతరం ఎస్బీఐ బ్యాంక్ డీఎఫ్ఎస్ రితేష్ పటేల్ మాట్లాడుతూ ప్రజలకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంపొందించేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.రైతులు,మహిళా సంఘాలు,యువతకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు,బీమా సదుపాయం,తదితర బ్యాంక్ సేవలు,అంశాలపై విస్తృత అవగాహన కల్పిస్తారన్నారు.ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకు సేవల వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్బిఐ ఎజిఎం తాన్య శర్మ,డీజీఎంలు కుమార్ రోహిత్, సతీష్ కుమార్ జనరల్ మేనేజర్,వికారాబాద్ రీజియన్ ఎజిఎం నితిన్ కుమార్,రమ్య,ఎల్డిఎం యాదగిరి,ఎంపిడిఓ అనురాధ, ఎజిఎం ఎస్ఎల్బిసి శ్రీహరి, నవాబ్పేట బ్రాంచ్ మేనేజర్ అరుణ్ కుమార్, గ్రామస్తులు,రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించిన జైపాల్ యాదవ్, ఎల్ ఎన్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గం ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన కడ్తాల్ మండల రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య మనుమడు జోగు శ్రవణ్ ను నిమ్స్ లో మంగళవారం జయపాల్ యాదవ్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డితో కలిసి పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం షాద్ నగర్ లో వృత్తిరీత్యా నివాసం ఉంటున్న జోగు శేఖర్ స్నేహల 18 నెలల కుమారుడు జోగు శ్రవణ్ ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు మొదటి అంతస్తు నుండి జారి కింద పడిపోయాడు. తల వెముక దెబ్బతినడంతో తల్లిదండ్రులు చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించగా సత్ఫలితాలను ఇవ్వకపోవడంతో మరొకసారి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ వైద్యులను సంప్రదించగా వైద్యులు తిరిగి ఆపరేషన్ చేయాలని తల్లిదండ్రులకు సూచించారని జోగు వీరయ్య తెలిపారు. ఈ మేరకు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి మంగళవారం చిన్నారి తల్లిదండ్రులను ఆసుపత్రిలో పరామర్శించారు. ప్రభుత్వం నుండి అందిన రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని తల్లిదండ్రులకు అందజేశారు. అందుబాటులో ఉన్న వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అదేవిధంగా బాధితులు అధైర్యపడవద్దని అన్నివేళల అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకోవడానికి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉంటారని తెలిపారు.

# చిన్నారులతో పూజలు అందుకుంటున్న గణనాథుడు



**పరిగి (క్రైమ్ మిర్రర్):** పరిగి నియోజకవర్గ దోమ మండల కేంద్రంలో నవీన యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన గణనాథుని దగ్గర చిన్నారి ఆరాధ్య చేసిన పూజ భక్తులను ఆకట్టుకుంది. చిన్నారులు అందరూ ఆటపాటలతో తమ భక్తిని చాటుకున్నారు. తమ భక్తి పారవశ్యంతో ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదల స్వీకరించి భజన కార్యక్రమం నిర్వహించారు.



# ఘనంగా మాజీ ఎంబీసీ చైర్మన్ నంది కంటి శ్రీధర్ జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుకలు మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ని సఫిల్ గూడా చౌరస్తా, ఈస్ట్ ఆనంద బాగ్ డివిజన్లో నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు వసగోని శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లో ఐసిఐసిఐ బ్యాంక్ వద్ద కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేసే నాయకుడు శ్రీధర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్ మిర్రర్ కథనానికి స్పందన,,,పూడ్చిన గుంతలు

- కృతజ్ఞతలు తెలిపిన వాహనదారులు,ప్రజలు

**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని బట్లకాల్వ నుండి లక్ష్మీదేవిగూడెం వెళ్ళే దారిలో విద్యుత్ అధికారులు (కాంట్రాక్టర్ సిబ్బంది) విద్యుత్ స్థంబాలు వేయడానికి పలు చోట్ల సుమారు 15 రోజుల క్రితం గుంతలు తీస్తున్న సమయములో నీటి పైపులు పగిలిపోయి వాహనదారులు ,ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుండటంతో ఆదివారం క్రైమ్ మిర్రర్ దినపత్రిలో " గుంత తీశారు ..యాది మరిచారు..ఎవరిది నిర్లక్ష్యం ..! " అనే శీర్షికతో ప్రచురితమయిన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి జెసిబి సహాయంతో గుంతలు పూడ్చారు.దీనితో వాహనదారులు ప్రజలు క్రైమ్ మిర్రర్ పత్రికకు,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## గుంత తీశారు.. యాది మరిచారు.. ఎవరిది నిర్లక్ష్యం...!

ఇబ్బందులు పడుతున్న ప్రజలు..ప్రమాదాలు జరుగుతున్న పట్టింపు లేదు

పట్టించుకొని సంబంధిత అధికారులు

**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** గుంత తీసి యాది మరిచిన సంఘటన మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలో చోటు చేసుకుంది.గ్రామ పంచాయతీ పరిధిలోని బట్లకాల్వ నుండి లక్ష్మీదేవిగూడెం వెళ్ళే దారిలో విద్యుత్ అధికారులు (కాంట్రాక్టర్ సిబ్బంది) విద్యుత్ స్థంబాలు వేయడానికి పలు చోట్ల సుమారు 15 రోజుల క్రితం గుంతలు తీస్తున్న సమయములో నీటి పైపులు పలిగి పోవడం జరిగింది..ఏర్పడ్డ గుంతలతో వాహనదారులు ,ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు మార్లు తిరిగిన పట్టించుకునే నాధుడే కరువయ్యారాని ప్రజలు వాపోతున్నారు..సంబంధిత అధికారులు సమస్యను పరిశీలించి వెంటనే ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రమాదాల బారిన పడకుండా పరిష్కరించాలని ప్రజలు అధికారులకు విన్నవిస్తున్నారు..

31 Aug 2025 / Page 6

epaper.crimemirror.com

## కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై దర్యాప్తు చేయడానికి సిబిఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నాం...!

- అవినీతి సొమ్ములో వాటా తేలనందుకే కవిత తిరుగుబాటు..!
- బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి...!



**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:-** గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో వేలకోట్లలో అవినీతి జరిగిందని, కేసును సిబిఐకి అప్పగించి సమగ్ర దర్యాప్తు జరిపించాలని మొదటి నుంచి భారతీయ జనతా పార్టీ పోరాడగా ఎట్టకేలకు తెలంగాణ ప్రభుత్వం స్పందించి కేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లకు పైగా ప్రజాధనాన్ని వృధా చేసి, అధికార దాహంతో లక్షల కోట్ల అవినీతి సొమ్మును అందిన కాడికి దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టిన కల్వకుంట్ల కుటుంబంపై సిబిఐ వేగవంతమైన దర్యాప్తు చేసి దోచుకున్న సొమ్మును తిరిగి ప్రజా ఖజానాకు మళ్ళించాలని అన్నారు. దోచుకున్న అవినీతి సొమ్ము పంపకాలలో తన వాటా తేలనందుకే కల్వకుంట్ల కవిత పార్టీపై, కుటుంబంపై ఎదురు తిరిగారని పేర్కొన్నారు. అతి తొందరలో బీఆర్ఎస్ కనుమరుగు కానుందని అన్నారు.

## కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిపై ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారు

- ఆంధ్రజ్యోతి ప్రతికను తలపించేలా
- "అందజ్యోతి" అనే నకిలీ పేపర్ ను క్రియేట్ చేసి


# కాళేశ్వరంలో అవినీతి లేదు

రిపోర్టు అంత రేవంత్ రెడ్డి ఆడిస్తున్న డ్రామా, అందుకే నేను అసెంబ్లీకి రాలేదు

- కేవలం రూ. 6 కోట్లు మాత్రమే రికవరీ చేయాలని రిపోర్టులో ప్రస్తావించారు
- లక్ష కోట్ల రూపాయల అవినీతి అని రేవంత్ చెప్పిన మాటలన్ని అబద్దాలేనా ?
- ఓటుకు నోటు కేసులో అరెస్టయిన పగతో రేవంత్, కేసీఆర్ మీద కక్ష సాధిస్తున్నారు
- ఆ రిపోర్టులో అవినీతి ప్రస్తావన లేదు కాబట్టే రేవంత్ సభ నుండి తప్పించుకున్నాడు
- కాళేశ్వరంపై సభ పెట్టుకొని మధ్యలో హెలికాప్టర్‌లో కేరళకు వెళ్లాల్సిన అవసరమేంటి ?
- కేసీఆర్ మీద చర్యలు తీసుకోకుండా సీబీఐ అప్పగించడంలో రేవంత్ ఉద్దేశం ఏంటి ?
- బీజేపీతో రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారని

FAKE NEWS

మిగతాది 3వ పేజీలో...

**మునుగోడు,సెప్టెంబర్ 02(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రజ్యోతి ప్రతికను తలపించేలా "అందజ్యోతి" అనే నకిలీ పేపర్ ను క్రియేట్ చేసి కొంతమంది కావాలనే "కాళేశ్వరంలో అవినీతి లేదు" అనే హెడ్ లైన్ తో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనని, ప్రస్థావించని మాటలను తమ ఇష్టానుసారంగా రాస్తూ ఆ అందజ్యోతి పేపర్ క్లిప్పింగ్ లను సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కమిషన్ల కోసం కట్టిందని మొట్టమొదట అసెంబ్లీ లో ప్రస్తావించిందే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని గుర్తు చేశారు. మొదటినుండి కూడా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై అనుమానాలు ఉన్నాయని మీడియా ముందు చెప్పిందే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయంగా మారిందని కేవలం కాంట్రాక్టర్లు, కెసిఆర్ కుటుంబం లబ్ధి కోసమే నిర్మిస్తున్నారని ఎన్నోసార్లు గొంతెత్తి సమాజానికి చాటి చెప్పిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై అసత్య వార్తా ప్రచారాలను తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారని త్వరలో వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పై పదేపదే సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు వార్తలు, నిరాధార వార్తలు ప్రచారం చేస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలని తెలుపుతున్నారు . సందర్భం వచ్చినప్పుడు ఇలాంటి తప్పుడు వార్తలు నిరాధార వార్తలు రాస్తున్న వారికి ప్రజలే బుద్ధి చెబుతారని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# బాలాజీ నగర్ లో పీజీ హాస్టల్ లీజు గడువు తీరకముందే ఖాళీ చేయమని జులుం చూపిస్తున్న ఇంటి యజమాని

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి లోని బాలాజీ నగర్ డివిజన్ లో గల ఓ పీజీ హాస్టల్ లో 40 మంది విద్యార్థులు, ఉద్యోగులు ఉండగానే హాస్టల్ యజమాని విద్యుత్ మీటర్లను తొలగించి హాస్టల్ ఉంటున్న వారిని ఇబ్బందులకు గురిచేశాడు. హాస్టల్ యజమాని హాస్టల్ వార్డెన్ కు మధ్య జరిగిన వివాదంలో పీజీ హాస్టల్లో ఉంటున్న 40 మంది యువకులు విద్యుత్ లేక, నీళ్లు లేక, భోజనం లేక రోడ్డుపైన పడ్డారు. దీంతో మంగళవారం హాస్టల్ ముందు యువకులు ఆందోళనకు దిగారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ లోని ప్లాట్ నెంబర్ 15-21-6 లో ఓనర్ రమేష్ చంద్ర మహిష్కర్ స్థానిక మహిళ హరీషకు హరి శ్రీ మెన్స్ పీజీ హాస్టల్ లీజ్ పద్ధతిలో ఇచ్చాడు. లీజ్ సమయంలో హరీష దగ్గర దాదాపు రూ.24 లక్షల రూపాయలు తీసుకున్న ఓనర్ తిరిగి చెల్లించే క్రమంలో ఇద్దరు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఓనర్ కుమారుడైన శశాంక్ మహిష్కర్ తన పలుకుబడిని ఉపయోగించి విద్యుత్ శాఖ అధికారుల సహాయంతో సోమవారం పీజీ హాస్టల్ గదులకు సంబంధించిన 13 మీటర్లను తొలగించాడు. దీంతో హాస్టల్ లో ఉంటున్న 40 మంది వరకు విద్యార్థులు, ఉద్యోగులు రాత్రి నుండి కరెంటు లేక, నీళ్లు లేక, తినడానికి తిండి లేక పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో మంగళవారం ఉదయం స్థానిక హాస్టల్ ముందు ఆందోళనకు దిగారు. గత రెండు రోజులుగా విద్యుత్ లేక తిండి లేక నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడ్డామని తమకు న్యాయం చేయాలని ఆందోళన చేశారు. ఈ విషయమై హాస్టల్ లీజ్ తీసుకున్న నిర్వాహకురాలు హరీష మాట్లాడుతూ స్థానికంగా జరుగుతున్న వివాదం కోర్టు పరిధిలో ఉందని అయినప్పటికీ విద్యుత్ శాఖ వారు మీటర్లను తొలగించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయమై తాను పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం నిమజ్జనం సందర్భంగా సోమవారం వరకు తమకు టైం కావాలని చెప్పినప్పటికీ ఓనరు విద్యుత్ శాఖ అధికారులు వినకుండా బాలాజీ నగర్ ఏఈ దౌర్జన్యంగా మీటర్లను తొలగించారని ఆమె ఆరోపించారు. హాస్టల్ అదనపు నిర్మాణం కోసం దాదాపు రూ. 15 లక్షల వరకు ఖర్చయిందని, ఇంటి యజమానికి 24 లక్షలు, మొత్తం 40 లక్షల రూపాయలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి లీజు అవ్వకముందే ఖాళీ చేయాలని, మహిళను అని చూడకుండా ఇంటి యజమాని కుమారుడు దుర్భాషలాడుతున్నాడని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు ఈ విషయంపై దర్యాప్తు చేసి న్యాయం చేకూరే విధంగా చేయాలని హరీష పోలీసులను కోరారు.

